## దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయంలో గుత్తా అమిత్‌రెడ్డి పూజలు

దర్వేశిపురంలో పూజలు చేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 2: కనగల్ మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ సన్నిధిలో శుక్రవారం గుత్తా వెంకట్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి శనివారం పూజలు చేశారు. ఆయన వెంట కనగల్ జడ్పీటీసీ చల్లా వెంకటేశం, ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సిరెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగులవంచ వెంకటేశ్వరావు, అయితగోని స్వామి గౌడ్ తదితరులున్నారు.

## ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2: నాగార్జునసాగర్ ఎడమకాల్వకు, ఎస్ఎల్‌బీసీ, వరదకాల్వకు నీటిని విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హైదరాబాద్‌లో తెలంగాణ రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు, తాగునీటి సమస్యలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలను నింపితే భూగర్భజలాలు పెరుగుతాయని, తద్వారా తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. స్పందించిన మంత్రి సంబంధిత ఎస్ఎస్పీ ఎస్ఈకి ఫోన్ చేసి నీటి విడుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం, పారేపల్లి శేఖర్‌రావు పాల్గొన్నారు.

## రైల్వే అండర్‌పాస్ నిర్మాణం ఆపాలని వినతి

ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజే స్తున్న నాయకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 : మండలంలోని చిల్లాపురం గ్రామానికి వెళ్లేదారిలో భాగ్యగోప సముద్రం తండా వద్ద రైల్వే అధికారులు అండర్‌పాస్ నిర్మాణాన్ని ప్రజాభీష్టం మేరకు వెంటనే ఆపాలని కోరుతూ పట్టణంలోని స్థానిక గిరిజన సంఘం నాయకులు ఆర్డీఓ చెన్నయ్యకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్ మాట్లాడుతూ రైల్వే అండర్‌పాస్ నిర్మించడం వల్ల వ్యవసాయ పనులకు సంబంధించి వరి ట్రాక్టర్లు, కోత మిషన్లు, గడ్డి లోడ్, స్కూల్ బస్సులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. వర్షాకాలం వస్తే అందులో నీరు చేరి రాకపోకలకు తీవ్రమైన ఆటంకాలు ఏర్పడుతాయని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో ట్యాంక్‌తండా సర్పంచ్ రామచంద్రు, నాయకులు వినోద్‌నాయక్, సైదానాయక్, మోహన్‌నాయక్ తదితరులుఉన్నారు.

## గంగపుత్ర బెస్త సంఘాలు ఏకం కావాలి : అంబటి వెంకన్న

కేక్ తినిపిస్తున్న అంబటి వెంకన్న

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 2: రాష్ట్ర వ్యాప్తంగా గంగపుత్ర బెస్త సేవా సంఘాలు ఏకతాటి మీదికి రావల్సిన అవసరం ఉందని బెస్త సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి వెంకన్న అన్నారు. సంఘం 17 వార్షికోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలోశుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం అంబటి వెంకన్న మాట్లాడుతూ హక్కుల కోసం కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వెంకటేశం, రామకృష్ణ, మురళీధర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబర్ యాడ్ చేసుకోవాలి : డీఈ

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 2 : వినియోగదారులు తమ విద్యుత్ మీటర్‌కు మొబైల్ నంబర్‌కు లింక్ చేసుకోవాలని డీఈ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల విద్యుత్ అంతరాయం కలిగిప్పుడు ఏసమయానికి కరెంట్ వస్తుందో సమాచారాన్ని తెలియపరుస్తుందని,అలాగే నెలవారి కరెంట్ బిల్లు ఎంత వచ్చిందో తెలుసుకోవచ్చని, బిల్లు కట్టిన వెంటనే మొబైల్‌కు మెసేజ్ వస్తుందని పేర్కొన్నారు. దీని కోసం http://tssouthernpower.com/updatemobilenumber లింకు ద్వారా చేసుకోవచ్చని సూచించారు. లేదా విద్యుత్ నెల వారి బిల్లులకోసమై ఇంటి వద్దకు వచ్చినప్పుడు మీ మీటరు సర్వీసు నంబర్, మీ పేరు,సెల్ ఫోన్ నంబర్ వివరాలు తెలిపితే లింక్ పంపిస్తారని తెలిపారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుకు కోసం దరఖాస్తు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు సైతం కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 2020 సంవత్సరం కంటే ముందు డిగ్రీ పట్టా పొందిన వారు ప్రొవిజనల్ సర్టిఫికెట్, మెమో(గెజిటెడ్ అధికారితో సంతకం చేయించిన జిరాక్స్ కాపీ), ఓటరు ఐడీ కార్డు, పాస్ సైజ్ ఫొటోలు, మొబైల్ నంబర్, ఆధార్‌నంబర్‌ను దరఖాస్తు ఫారంలో నింపి తాసీల్దార్ కార్యాలయంలో ఈనెల 6లోపు అందజేయాలని సూచించారు.

ఎవరికైనా సందేహాలు ఉన్నట్లయితే బీఆర్ఎస్ కార్యాలయం ఫోన్ నంబర్ 7675 966631 సంప్రదించాలని పేర్కొన్నారు.

దరఖాస్తు అందజేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

### ఎంపీ స్థానానికి కుందూరు రఘువీర్‌రెడ్డి దరఖాస్తు

హాలియా, ఫిబ్రవరి 2 : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తన అన్న కుందూరు రఘువీర్‌రెడ్డికి అవకాశం కల్పించాలని కోరుతూ సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం దరఖాస్తు అంద జేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

### బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

నాంపల్లి, ఫిబ్రవరి 2 : గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లచ్చిరెడ్డి హెచ్చరించారు. మండలంలోని దేవాత్‌పల్లి గ్రామంలో శుక్రవారం తనిఖీ చేయగా బొడ్డు విశ్వనాథం వద్ద 7లీటర్ల మద్యం, 2 బీర్లు లభించినట్లు వాటిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

### స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 : మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన కోణం శ్రీశైలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2005-06 సంవత్సరంలో ఆయనతో పాటు జడ్పీ ఉన్నత పాఠశాల చదివిన విద్యార్థులు మృతుడి కుమార్తె అమూల్య పేరుపై రూ. 20వేలు డిపాజిట్ చేశారు. అట్టి పత్రాన్ని శుక్రవారం శ్రీశైలం కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో దొండ రమేశ్, మేడి మహేశ్, జెర్రిపోతుల ఉపేందర్, మిర్యాల నర్సింహులు పాల్గొన్నారు.

### హలో బీసీ చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 2 : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7,8,9 తేదీల్లో తలపెట్టిన హలో బీసీ చలో ఢిల్లీ కరపత్రాలను స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ లో శుక్రవారం ఆ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈనెల 7న తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణరాజు, నాయకులు గుణగంటి వెంకన్నగౌడ్, నల్లగంతుల నాగభూషణం, కార్తీక్, అశోక్, పర్వేజ్ ,రాణి, బేబీ, శివ, సతీశ్, పాల్గొన్నారు.

### నేడు మర్రిగూడ మండల సమావేశం

మర్రిగూడ, ఫిబ్రవరి 2 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## కేవీకేలో అధిక సాంద్రత ఉత్పత్తులపై శిక్షణ

పత్తి యంత్రాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

త్రిపురారం, ఫిబ్రవరి 2: మండలంలోని కంపసాగర్ కేవీకేలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. కేవీకే కంపసాగర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతులతో పత్తిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను, వరిలో ఎరువులు, నేల స్థితిని వివరించారు. పత్తి, వరి, కంది పంటలను ఆశించే చీడపీడల గురించి శాస్త్రవేత్తలకు తెలిపారు. ఈ విషయాలపై వ్యవసాయశాఖ అధికారులు అడిగిన ప్రశ్నలకు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం కేవీకేలో ఉన్న పత్తి యంత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ లింగయ్య, హాలియా వ్యవసాయ సంచాలకులు వెంకటరవీంద్ర,పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జానయ్య

హాలియా, ఫిబ్రవరి 2 : అగ్ని ప్రమాదాల నివారణపై మండలకేంద్రంలోని టైం స్కూల్ విద్యార్థులకు అగ్ని మాపక అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఎస్ఐ జానయ్య మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ జానయ్యను పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నల్లగొండలో శివ శంభో షార్ట్ ఫిలీం చిత్రీకరణ

షార్ట్ ఫిలీం చిత్రీకరిస్తున్న కెమెరామన్

రామగిరి, ఫిబ్రవరి 2: జిల్లా కేంద్రంతో పాటు పానగల్, పరిసర ప్రాంతాల్లో అనంత క్రియేషన్స్ బ్యానర్స్ నిర్మిస్తున్న 'శివ శంభో' షార్ట్ ఫిలీం శుక్రవారం చిత్రీకరించారు. పచ్చల సోమేశ్వరాలయంతో పాటు పలు ప్రాంతాల్లో షూటింగ్ చేశారు. నల్లగొండకు చెందిన వర్ధిని, క్రిష్‌నాయికా నటించారు. ప్రముఖ సాహితీవేత్త దొరవేటి మాటలు, పాటలు , సంగీతం అందించారు. కార్యక్రమంలో కెమెరామన్ అశోక్, ఎడిటర్ భాస్కర్ నటులు బేబీ రిషిత, మహమ్మద్ భాషా, శ్రీకుమారి, రాజమల్లు పాల్గొన్నారు.

## 'కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి'

కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీదేవిరెడ్డి

కట్టంగూర్, ఫిబ్రవరి 2 : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. కట్టంగూర్‌లో శుక్రవారం ఆ పార్టీ మండలాధ్యక్షుడు పబ్బు వెంకన్న అధ్యక్షతన జరిగిన గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 4 నుంచి 8వ వరకు గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, నాయకులు పాదూరి వెంకట్‌రెడ్డి, పసుల సైదులు, గున్నాల నాగరాజు, కారంపూడి సాయికుమార్, ఆంజనేయులు, ముడుసు భిక్షపతి పాల్గొన్నారు.

### 16న సమ్మెను విజయవంతం చేయాలి

నాంపల్లి ఫిబ్రవరి 2 : ఈ నెల 16 న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మండలంలోని ఆశ కార్యకర్తలు శుక్రవారం మండల వైద్యాధికారికి సమ్మె నోటీస్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త రాథోడ్ కవిత, ఏదుళ్ల కవిత, సునీత, విజయక్ష్మి, శోభా, సునీత, ధనలక్ష్మి, సైదమ్మ పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచులకు సన్మానం

దేవరకొండ రూరల్ : కొండభీమనపల్లిలో మాజీ సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణశర్మ

మునుగోడు ఎంపీడీఓ కార్యాలయంలో మాజీ సర్పంచులకు సన్మానం

దేవరకొండ రూరల్, ఫిబ్రవరి 2 :మండలంలోని కొండభీమనపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్తులు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని పూలమాలతో సన్మానించారు. అనంతరం గ్రామ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ రామకృష్ణ శర్మను సత్కరించారు. కార్యక్రమం లో ఎంపీఓ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మునికుంట్ల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కళ్యాణ్ పాల్గొన్నారు.

● మునుగోడు : సర్పంచుల పదవీ కాలం ముగియడంతో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, ఎంపీడీఓ రాంపర్తి భాస్కర్‌గౌడ్ శుక్రవారం ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులను శాలువా కప్పి, జ్ఞాపిక అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, తాసీల్దార్ నరేందర్, డీటీ నరేశ్, సూపరిటెండెంట్ విజయభాస్కర్, పాల్గొన్నారు.

● మిర్యాలగూడ రూరల్ : మండలంలోని చింతపల్లి మాజీసర్పంచ్ బానోతు లలితాక్రూనాయక్, పాలక వర్గాన్ని గ్రామస్తులు శుక్రవారం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

● నల్లగొండ రూరల్ : మండలంలోని కుదా పన్‌పూర్‌లో మాజీ సర్పంచ్ జాన్‌రెడ్డిని,పాల కవర్గాన్ని ఎంపీటీసీ రాజుపేట మల్లేశ్ గౌడ్ సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేణుక, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ డైరెక్టర్ కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

త్రిపురారం, ఫిబ్రవరి 2: మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ మెరుగు నాగేందర్ తల్లి లక్ష్మమ్మ శుక్రవారం మృతిచెందింది. ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ్, బండారు ప్రసాద్, ఇంజం రాంరెడ్డి, జానకీరాములు ఉన్నారు.

## 10న జిల్లా స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

రామగిరి, ఫిబ్రవరి 2: జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 10న విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైట్‌లో ఉదయం 10గంటలకు బొమ్మలు గీయడం, పద్యాలు, పాటలు, ఉపన్యాస పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈనెల 5న పాఠశాల, 7న మండల స్థాయిల్లో పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన వారిని ఈనెల 28న రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగే పోటీలకు పంపిస్తామన్నారు.

పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతినిగాని 9848578845లో సంప్రదించాలన్నారు.

## నేడు జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్

రామగిరి, ఫిబ్రవరి 2: సాంఘిక శాస్త్ర ఫోరం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లమేకల వెంకటయ్య, లోట్ట పల్లి కోటయ్య శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30కి జిల్లా కేంద్రంలోని డైట్ సమావేశ మందిరంలో పరీక్ష ఉంటుందన్నారు. ప్రతిభ చూపిన వారికి ఈనెల 10న రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లో టెస్ట్ ఉంటుందని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేలా అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధిగా విద్యార్థులు హాజరుపర్చాలని కోరారు. పూర్తి వివరాలకు 9951190467లో సంప్రదించాలన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మిఠాయి పంపిణీ

నార్కట్‌పల్లి : కూలీలకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ యాదగిరి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని బ్రాహ్మణవెల్లెల, చౌడంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ కూలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యాదగిరి కూలీలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ యాదయ్య, ఎఫ్ఏ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

n పెద్ద అడిశర్లపల్లి : మండలంలోని ఎర్ర గుంటతండాలో పని ప్రదేశంలో సిబ్బంది, కూలీలు కలిసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సం దర్భంగా ఎంపీడీఓ బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ ఏర్పడి 18 సంవత్సరాలు గడిచి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశం కల్పించిందని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్, ఈసీ నాగేంద్ర చారి, టీఏలు దశరథ రెడ్డి, గిరిబాబు, అలివేలు పాల్గొన్నారు.



వీపపల్లి : ఎర్ర గుంటతండాలో ..

## మేజర్లకు సాగు నీటిని విడుదల చేయాలి : సీపీఎం

సూరేపల్లిలో ఎండిపోతున్న వరి పంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకుడు శ్రీను

నిడమనూరు, ఫిబ్రవరి 2: సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మేజర్లకు తక్షణమే సాగు నీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సూరేపల్లి మేజర్ పరిధిలో బోరు బావుల కింద సాగు చేస్తున్న వరి పంటలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరు బావుల కింద సాగు చేస్తున్న పంటలు భూగర్భజలాల మట్టం పడిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్, దుండిగల చిన్న నర్సింహ, మల్సూర్, చిన్న ఎల్లయ్య, ఎలమంద, శివ, లింగయ్య తదితరులున్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు కుటుంబానికి సిద్ధార్థ పరామర్శ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2: మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడేనికి చెందిన బెజ్జంకి రామాచారి గురువారం రాత్రి మృతి చెందారు. బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ శుక్రవారం రామాచారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట పూనాటి లక్ష్మీనారాయణ, తిరంశెట్టి కోటేశ్వర్‌రావు, నాంపల్లి ఏసు, నగేశ్, శివ, భార్గవ్, శ్రీను, శివ, సామ్యూల్ ఉన్నారు.

## పంచాయతీలకు ప్రత్యేకాధికారుల నియామకం

నిడమనూరు, ఫిబ్రవరి 2 : సర్పంచుల పదవీ కాలం ముగియడంతో మండలంలోని 29 పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఎంపీడీఓ ప్రమోద్ కుమార్ శుక్రవారం ప్రత్యేకాధికారుల వివరాలను విలేకరులకు వెల్లడించారు. రేగులగడ్డ, నారమ్మ గూడెం పంచాయతీలకు-జి. వరలక్ష్మి(పంచాయతీరాజ్ ఏఈ), వల్లభాపురం, వడ్డెరి గూడెం-రాజరాజేశ్వరి(ఐసీడీఎస్ సూపర్‌వైజర్), నిడమనూరు-కె.ప్రమోద్ కుమార్(ఎంపీడీఓ),తుమ్మడం, పార్వతీపురం, ఇండ్లకోటయ్యగూడెం - జంగాల కృష్ణయ్య(తాసీల్దార్); రాజన్న గూడెం, శాఖాపురం, మార్లగడ్డ క్యాంపు - ప్రవీణ్ రాజా( ఏఈ, నీటిపారుదల శాఖ), సూరేపల్లి, వెనిగండ్ల, బంకాపురం-డి.సునీత (గిర్దావర్); ముకుందాపురం, బొక్కమంతల పహాడ్, వెంగన్న గూడెం-విజయ్ కుమార్ (మండల సర్వేయర్), గుంటిపల్లి, వేంపాడు-బోనగిరి రమేశ్(సూపరింటెండెంట్, మండల పరిషత్), ముప్పారం, సోమోరి గూడెం, గుంటుకగూడెం-ఎం.మునికృష్ణయ్య (ఏఓ), ఎర్రబెల్లి, బంటువారిగూడెం-పి. రామలింగయ్య(ఎంపీఓ), మారపాక, వెంకటాపురం, ఎర్రగూడెం-ఎం.ఎ. రషీద్ (నాయబ్ తాసీల్దార్), ఊట్కూరు, నందికొండ వారి గూడెం-జి.గ్రీష్మారెడ్డి (ఏఈ, గ్రామీణ నీటిపారుదల శాఖ) లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

● హాలియా : కొత్తపల్లి, పంగవానికుంట గ్రామాలకు తాసీల్దార్ జయశ్రీ, మదారి గూడెం, పులిమామిడి, శ్రీనాథపురం గ్రామాలకు ఎంపీడీఓ దేవిక, రామడుగు, యాచారం, తిమ్మాపురం-బి.వెంకటేశ్వర్లు, చింతగూడెం, పాలెం-రవీందర్‌రెడ్డి, పేరూరు, పంగవానికుంట-ప్రవీణ్, కొరివేనుగూడెం, వీర్ల గడ్డతండా- సాయిప్రసాద్, హజారిగూడెం, నాయుడుపాలెం-సరిత, చల్మారెడ్డిగూడెం, కొట్టాల-మురళి, ముక్కమాల, అన్నారం-జగపతిబాబు, మారేపల్లి-నరేశ్‌ను నియమించారు.

● నల్లగొండ రూరల్ : ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అన్నెపర్తి ,బుద్దారం గ్రామాలకు తాసీల్దార్ శ్రీనివాస్, కాకుల కొండారం, కుదావన్‌పూర్ ,దోనకల్, రాములబండ- ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్‌భట్ల, పాతూర్, చెన్నుగూడెం-డిప్యూటీ తాసీల్దార్ రామకృష్ణ, ఎం.దోమపల్లి, రంగారెడ్డి నగర్- డిప్యూటీ తాసీల్దార్ తబితా, అప్పాజీపేట-వెటర్నరీ డాక్టర్ సందీప్‌రెడ్డి, ముషంపల్లి , రసూల్‌పూర్- వెటర్నరీ డాక్టర్ బొల్లెద్దు రవికుమార్, దండంపల్లి,రెడ్డి కాలనీ- పీఆర్ ఏఈ విరంచి, చందనపల్లి, ఖాజీరామారం-ఎంపీఓ మాధవరెడ్డి, పెద్ద సూరారం, చిన్నసూరారం- ఆర్‌అండ్ బీ ఏఈ గౌస్, జీకే అన్నారం, వెలుగుపల్లి- ఆర్ డబ్ల్యూ ఏఈ ఎండీ షఫీయోద్దీన్, కంచనపల్లి, దీపకుంట, గుండ్లపల్లి- హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, మేళ్లదుప్పలపల్లి,తొర్రగల్ ,అన్నారెడ్డి గూడెం -ఏఈ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.

నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
వధువు కావలెను
కోమట్ల అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35, M.Sc., M.Ed., D.Ed ప్రైవేటు లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 36 లక్షలు, నల్లగొండ. సెల్:9121325068.
NLG-
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రియములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల